క్లుప్తంగా

నూతన చైర్మన్లకు సన్మానం



పెర్కిట్: జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలంగాణ కో–ఆపరేటివ్ యూనియన్ చైర్మన్‌గా, ఈరవత్రి అనిల్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. దీంతో నాయకులు వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు క్లీం మల్లా రెడ్డి, తిర్మన్‌పల్లి నవనీత్, చిరంజీవి పాల్గొన్నారు.

అంక్సాపూర్‌లో బాజిరెడ్డి సమావేశం



వేల్పూర్: అంక్సాపూర్‌లో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలపై జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మల్లాపూర్ రైతులను కలిసేందుకు వెళ్తున్న ఆయన అంక్సాపూర్‌లో ఆగారు. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు దేగాం రాములు, ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, సుంకెట పెద్దమల్లయ్య, పారుటి గంగయ్య ఇతర నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఎన్నికలపై చర్చించారు. ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అంక్సాపూర్‌తో పాటు వేల్పూర్ మండలంలో బీఆర్‌ఎస్‌కు అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానాలు

నవీపేట: నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మహాజనసభ లో పలు అభివద్ధి పనులకు తీర్మానాలు చేశారు. మండల కేంద్రంలో నూతన రైతు శిక్షణా కేంద్రాన్ని నిర్మించాలని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, గోదాములను నిర్మించాలని తీర్మానించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు, సీఈవో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



వేల్పూర్: మండలంలోని లక్కోర గ్రామానికి చెందిన మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సుభాష్‌కు ఇటీవల గుండె ఆపరేషన్ జరుగగా ఆయనను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విఠలేశ్వరాలయంలో కుంకుమార్చన

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు తిరుపతి కంకణాలు, శ్రీవారి భక్తి ప్రవచన పుస్తకాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రచార పరిషత్ కార్యదర్శి సీతారామ చంద్రమూర్తి, వేద బ్రాహ్మణులు శ్రీనివాస్, రామ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, గెంటిల సాయిలు, కౌలస్ గంగాధర్, కర్క అశోక్, మోత్కురి నారాయణ, పోతరాజు లింగం తదితరులు పాల్గొన్నారు.

ఆనకట్టకు మరమ్మతులు



డొంకేశ్వర్: మండలంలో ఎస్సారెస్పీ ముంపు నుంచి తేలిన జీజీ నడ్కుడ ఆనకట్టకు ఉపాధి హామీ కూలీలు మరమ్మతులు చేపడుతున్నారు. కొద్దిభాగం కట్ట తెగిపోవడంతో చెరువు కుంటలోని నీరు వెళ్లిపోకుండా, రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు మట్టిని పోసి సరి చేశారు. దీంతో రైతులు, మత్స్యకారులు ఈదారి కుండా ప్రయాణించడానికి అవకాశం ఏర్పడింది.

పేకాట స్థావరంపై దాడి

మాక్లూర్: మండలంలోని గుత్ప, కల్లెడి శివారులో కొనసాగుతున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురిని అరెస్టు చేయగా వారి నుంచి రూ.10,520 నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి తెలిపారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, సిబ్బంది లక్ష్మన్న, సుదర్శన్, గజేందర్, అనిల్‌కుమార్, నర్సయ్య పాల్గొన్నారు.

ముగియనున్న కాంప్లెక్స్ లీజు గడువు

- కొత్త టెండర్లు నిర్వహించనున్న మున్సిపల్
- ఆశావహుల ఎదురుచూపు



బోధన్ బల్దియా కార్యాలయం

బోధన్‌టౌన్: బల్దియా పరిధిలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కాంప్లెక్స్ సముదాయాల 25 ఏళ్ల లీజు గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. బల్దియా ఆదాయం సమకూర్చేందుకు, కావాల్సిన ఆదాయ వనరులను నాటి ఉమ్మడి ప్రభుత్వం 1998లో ఐడీఎస్‌ఎంటీ స్కీం నిధులతో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాతో పాటు, పాత బస్టాండ్‌లోని వీక్లీ మార్కెట్‌లో 72 దుకాణ సముదాయాలను రూ. కోట్లు వెచ్చించి నిర్మించింది. ఈ దుకాణ సముదాయాలను టెండర్ ప్రాతిపాదికన, కాల పరిమితిని 25 ఏళ్లు లీజ్‌కు టెండర్ ప్రక్రియ ద్వారా నిర్వహించారు. టెండర్ ప్రక్రియలో పాల్గొని దుకాణాలు సాధించుకున్న వారికి సముదాయాలను అప్పగించారు.

అంబేడ్కర్ చౌరస్తాలో 30 దుకాణాలు..

మున్సిపల్‌కు ఆదాయం సమకూర్చేందుకు అంబేడ్కర్ చౌరస్తాలో 30 దుకాణ సముదాయాలు ఉన్నాయి. వీటిని 25 ఏళ్ల పాటు లీజుకు అప్పగించారు. పైభాగంలో ఉన్న సముదాయాల్లో మెప్మా కార్యాలయం కొనసాగుతోంది. దుకాణ సముదాయాల్లోని ఒక్కో దుకాణం అద్దె రూ. 2 వేల నుంచి రూ. 7,529 వరకు వసూలు చేస్తున్నారు.

23 దుకాణాలకు..

అంబేడ్కర్ చౌరస్తాలోని కింది భాగంలో ఉన్న 26 దుకాణ సముదాయాలు ఈ నెల 31వ తేదీతో 25 ఏళ్ల లీజు గడువు ముగియనుంది. గడువు ముగిసిన అనంతరం దుకాణాలను బల్దియా అధికారులు సొంతం చేసుకుంటారా లేదా నూతన టెండర్ ప్రక్రియ నిర్వహిస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది. కాగా ఈ సారి దుకాణాలను దక్కించుకునేందుకు ఆశావహులు ఎదురుచూస్తున్నారు.

అద్దె బకాయిలు అడ్డుగా నిలుస్తాయా..?

అంబేడ్కర్ చౌరస్తాలో ఉన్న గల దుకాణా సముదాయాల అద్దె లీజు గడువుకు అడ్డుగా నిలుస్తుందా అనే అంశం అనుమానాలకు తావిస్తోంది. 26 దుకాణ సముదాయాల్లో 23 దుకాణాల లీజు గడువు ఈ నెల 31న ముగియనుంది. ఈ దుకాణాల్లో బల్దియాకు చెల్లించాల్సిన అద్దె బకాయిలు ఉన్నాయి. గడిచిన 6 నెలల నుంచే బకాయి అద్దె వసూళ్లను బల్దియా అధికారులు వేగవంతం చేశారు.

దుకాణాలను ఖాళీ చేయిస్తాం



అంబేడ్కర్ చౌరస్తాలో నిర్మించిన 26 దుకాణాల్లోని 23 దుకాణాల లీజు గడువు ఈ నెల 31న ముగియనుంది. లీజు గడువు ముగింపు అనంతరం దుకాణాలను ఖాళీ చేయిస్తాం. అనంతరం కొత్త టెండర్ నిర్వహిస్తాం.

– వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్

పశువులకు గాలికుంటు టీకాలు



ఐలాపూర్‌లో టీకా ఇస్తున్న పశు వైద్యాధికారి

నందిపేట్: మండలంలోని ఐలాపూర్‌లో ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారి హనుమంత్‌రెడ్డి బుధవారం తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 610 పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది విజయ, స్వప్న, విజయలక్ష్మి, సత్యం, శ్యామల గ్రామస్తులు పాల్గొన్నారు.

మాణిక్‌బండార్‌లో..

మాక్లూర్: మండలంలోని మాణిక్‌బండార్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే తెలిపారు. పాడి రైతులు తమ పశువులకు టీకాలను వేయించాలని సూచించారు. గ్రామంలో 768 పశువులకు టీకాలు వేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది వినీత, గంగాజమున, అహ్మద్‌పాషా, సుధీర్, జైల్‌సింగ్, శ్రీనివాస్, గంగాధర్, పుష్ప, లక్ష్మి, సందీప్ పాల్గొన్నారు.

అమీనాపూర్‌లో..

వేల్పూర్: మండలంలోని అమీనాపూర్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చినట్లు మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. రైతులు తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది మౌలానా, దయానంద్, వాజీద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

వర్ని: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కళ్లల్ గిరి కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వరి కోతలు ప్రారంభమైనందున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: వరి కోతలు ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోటగిరి సహకార సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. కోటగిరి సింగిల్ విండో 88వ మహాజన సభను బుధవారం సంఘ అధ్యక్షుడు కూచి సిద్దు అధ్యక్షతన నిర్వహించారు. సభలో విండో వైస్ చైర్మన్ గజేందర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కార్యదర్శి విఠల్, డైరెక్టర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ముగిసిన నామినేషన్ల పర్వం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసిందని గటడి ఆనంద్, తాళ్ల శ్రీనివాస్ అన్నారు. అధ్యక్ష పదవికి తెడ్డు నర్సయ్య, మద్దెపెల్లి మోహన్, చిలుక సుభాష్ కుమార్, ప్రధానకార్యదర్శికి దేవరశెట్టి అరుణ్ కుమార్, బొల్లారం రాజకుమార్, సంయుక్త కార్యదర్శి స్థానానికి మద్దుల గంగారాం, సింధుకర్ చరణ్ నామినేషన్ వేశారు. ఉపాధ్యక్ష పదవికి పోడేటి శంకర్, కోశాధికారికి తుమ్మ సుకేష్, లైబ్రరీ సెక్రెటరీకి సురా సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, జగదీశ్, టికె కోనేరు, కృష్ణంరాజు, ఐనారి అశోక్, ప్రవీణ్, రమేశ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

పెర్కిట్: ఆర్మూర్ మండలం పిప్రి, ఫతేపూర్, గోవిందపేట్ గ్రామాల్లో పట్టణానికి చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నీటి వృథా, ప్లాస్టిక్ వినియోగం వల్లే కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలపై చైతన్య పరుస్తున్నారు. కార్యక్రమంలో యూనిట్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, యాదగిరి, అనిత పవార్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు పరిశీలన

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ జాతీయ రహదారిపై లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తహసీల్దార్ గజానంద్ బుధవారం పరిశీలించారు. చెక్ పోస్టులో వాహనాల వివరాలకు సంబంధించిన రికార్డును తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా వెళ్లే వాహనాలను తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.

పాఠశాల కమిటీ ఎన్నిక

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నస్రీమ్ బేగం, కన్వీనర్‌గా పాఠశాల హెచ్‌ఎం బద్రి మధుపాల్, సభ్యులుగా పత్రి నందిని, మునుగంటి మౌనిక, గాజెనబోయిన మమత, సుద్దపల్లి లత, గణపురం సింధు, కట్ట విజయ, గోపు సంధ్య, తమ్మల లత, గుమ్ముల స్వప్న, పత్రి లత, జక్కుల రూప, కళ్ల రాజేశ్వరి ఎన్నికయ్యారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మాక్లూర్: సీపీఐ(ఎంఎల్) నాయకత్వంపై మోపిన పూసాలపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ నాయకులు రూపొందించిన గోడప్రతులను బుధవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ, పోలీసులు సీపీఐపై చేస్తున్న కట్టుకథలను ప్రజాస్వామ్యవాదులు, మేదావులు ఖండించాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దుద్దు గంగాధర్, లక్ష్మి, సాయిలు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వేల్పూర్‌లో ఫిజియోథెరపీ

వేల్పూర్: మండల విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ నిర్వహించారు. ఫిజియోథెరపీస్ట్ అరుణ దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించి వ్యాయామం చేయించారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు శైలజ, మౌళిక, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఒత్తిడికి గురి చేయొద్దు

మాక్లూర్: విద్యాపరంగా విద్యార్థులను ఒత్తిడికి గురి చేయొద్దని డీఈవో దుర్గాప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పదోతరగతి విద్యార్థులకు చదువుపై పలు సూచనలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల రిజిస్టరుతో పాటు వంటగదిని పరిశీలించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి వనిత, సిబ్బంది పాల్గొన్నారు.

సంగంలో 'పోషణ్ పక్వాడా'

బోధన్‌రూరల్: మండలంలోని సంగం గ్రామంలో బుధవారం మండల స్థాయి పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీవో జానకి హాజరై గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధ్యానత, పోషణ పద్ధతులపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు రాధిక, సౌజన్య, గంగవేణి, గోపిలక్ష్మి, ఆసియాబేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

నవీపేట: జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన యూనియన్ ప్రత్యేక సమావేశంలో వివిధ యూనియన్లకు చెందిన కార్మికులు ఐఎఫ్‌టీయూలో చేరారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో నాగనాథ్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాజేశ్వర్, గంగాధర్, దేవకి, పోశెట్టి, రాధా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండాలి

మాక్లూర్: పార్టీ నాయకులు ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. కల్లెడి గ్రామంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు దేగ పోశెట్టి సొంత డబ్బులతో నిర్మించిన వంటగదిని బుధవారం ప్రారంభించారు. అనంతరం సింగంపల్లి శివారులో జరుగుతున్న మొరం తవ్వకాలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్, వెంకటేశ్వర్‌రావు, కొట్టాల లింగారావు, బూరోళ్ల అశోక్, గంట చిన్నయ్య పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించాలి



ఆర్మూర్‌టౌన్: ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో పలు దుకాణాలకు వెళ్లి ఆస్తి పన్ను చెల్లించారా, ట్రేడ్ లైసెన్స్ ఉందా అని ఆరా తీశారు. అనుమతి లేకుండా సెల్లర్ నిర్మించిన బిల్డింగ్‌లను పరిశీలించారు. దుకాణదారులు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఆస్తి పన్ను 69శాతం పూర్తయిందని త్వరలో 100 శాతం పూర్తిచేస్తామన్నారు. ఆయన వెంట సానిటరీ ఎస్సై మహేశ్, సిబ్బంది పూర్ణమౌలి, మోహన్, అక్షయ్ తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి జన్మదిన వేడుకల్లో జిల్లా నేతలు



ఎడపల్లి: హైదరాబాద్‌లో నిర్వహించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకల్లో జిల్లా ముదిరాజ్ సంఘం నేతలు బుధవారం పాల్గొన్నారు. మాజీమంత్రిని గజమాలతో సన్మానించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు యాసాడ నర్సింగ్, ప్రధాన కార్యదర్శి గన్నారం రాజేందర్, జిల్లా విద్యా, క్రీడల కార్యదర్శి మద్దుల మురళి, యూత్ విభాగం ఉపాధ్యక్షులు సుమన్, లక్ష్మణ్ ఉన్నారు.

నియామకం



బోధన్: పట్టణ కేంద్రానికి చెందిన శివకుమార్ తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని వేదిక కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశంలో ఆయనను నియమించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్, రాష్ట్ర ప్రతినిధి సంజీవ్ ముదిరాజ్ చేతుల మీదుగా శివకుమార్ నియామకపత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కనుల పండువగా ఆలయ ప్రారంభోత్సవం



పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్‌లో శివ పంచాయతన సహిత హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జగద్గురు హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆలయంలో శివ పంచాయతన సహిత హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంపై శిఖరంతో పాటు ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి, ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

వర్ని(చందూర్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చందూర్, మోస్రా మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను బాన్సువాడ ఆర్డీవో రమేశ్ రాథోడ్ బుధవారం పరిశీలించారు. కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మాక్లూర్‌లో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు



మారంపల్లిలో హోమం నిర్వహిస్తున్న నాయకులు



నందిపేటలో పూజలు చేస్తున్న నాయకులు

పెర్కిట్: ఆర్మూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు కండె రాయుడు మల్లన్న స్వామి ఆలయంలో అర్చన చేయించారు. వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు కొత్తూరు గిరీష్, నాయకులు నడిసరం మల్లయ్య, ప్రళయ్ తేజ, రమేశ్‌యాదవ్, హరీశ్, అరుణ్, రూప్‌సింగ్, సురేష్, నాగేందర్, బుజ్జి, గంగాధర్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మాక్లూర్ మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాదాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగోనే సంతోష్, ముప్పా గంగారెడ్డి, సురేశ్‌నాయక్, చింత ప్రవీణ్ రెడ్డి, డి రమేశ్, గంగోనే వినోద్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

డొంకేశ్వర్: మండలంలోని మారంపల్లి దత్తాశ్రమంలో బీజేపీ నాయకులు హోమ పూజలు చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసిన కార్యకర్తలు ప్రజలకు స్వీట్లు పంచారు. రాష్ట్ర ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడు గంగాధర్, గంగాగౌడ్, రాజేంద్ర ప్రసాద్, బాలరాజ్, రాజేందర్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్: మండల కేంద్రంలోని నందికేశ్వర ఆలయంలో బీజేపీ నాయకులు పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగారెడ్డి ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సాగౌడ్, కుందపురం భోజన్న, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నాగ సురేశ్, మండల ప్రధాన కార్యదర్శి సాయికుమార్, పటేల్ రాజు, దమ్మాయి సుధాకర్, గడ్డం చిన్న రెడ్డి, గంగాధర్ గౌడ్, గోజూరి నరేందర్, కొత్తూరు ప్రవీణ్, తల్వేద గంగారెడ్డి, జుంబరి ముత్యం, కస్తూరి గంగాధర్, కొత్తూరు మల్లయ్య, ఎర్రం లింగం, చింత శ్రీను, షాపూర్ కష్ణ ,లక్కంపల్లి రవి, మేర ప్రవీణ్, ఐలాపూర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జంబిహనుమాన్, నవనాథ సిద్ధుల గుట్టపై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు కేక్‌కట్ చేసి సంబురాలు చేపట్టారు. ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కలిగోట గంగాధర్, ద్యాగ ఉదయ్, పాలెపు రాజు, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, పొల్కం వేణు, మందుల బాలు, కలిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



ఆలూర్‌లో..

పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులను గుర్తించాలి



బీఎల్వోలతో మాట్లాడుతున్న తహసీల్దార్

డొంకేశ్వర్: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులను గుర్తించాలని తహసీల్దార్ వెంకటరమణ బీఎల్వోలను ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. మండల వ్యాప్తంగా దివ్యాంగులు 350 మంది, అలాగే 80 ఏళ్లు పైబడిన వృద్ధులు 161 మంది ఉన్నారన్నారు. ఇందుకు బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి అలాంటి వారిని గుర్తించి ఫారం–12డి ద్వారా ఓటు వేసేందుకు దరఖాస్తు చేయించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఆర్ఐ రాజేశ్వర్, సర్వేయర్ కిషన్ తదితరులు ఉన్నారు.

ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఆర్మూర్‌టౌన్: ఆలూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పెద్ద గుసయ్య స్వామి విగ్రహానికి గోసంగి కులానికి ఎలాంటి సంబంధం లేదని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయి చరణ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం జిల్లా గోసంగి సంఘం సభ్యులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. పెద్ద గుసయ్య స్వామి బుడగ జంగల కులం ఆరాధ్య దైవమన్నారు. బుడగ జంగం కులం సభ్యులు గోసంగి కుల ధ్రువీకరణ పత్రం తీసుకొని మా హక్కులను కాలరాస్తున్నారన్నారు. కలెక్టర్ డీఎల్ఎస్‌సీ కమిటీని ఏర్పాటు చేసి నిజమైన గోసంగిలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గంగ నర్సయ్య, సాయన్న, మోహన్, మల్లేశ్ శ్రీను నాగరాజు, దేవయ్య, శంకర్, ప్రభాకర్ శేషి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే చేపడతాం



ఏడీతో వాగ్వాదానికి దిగిన స్థానికులు

బాల్కొండ: మండల కేంద్రంలోని 1333 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిలో రీ సర్వే చేపడతామని సర్వే ఆఫ్ ల్యాండ్ ఏడీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని సర్వే నంబరు 1333లో ఉన్న 224.19 ఎకరాల ప్రభుత్వ భూమిలో గత నెల రోజుల నుంచి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్వే బృందం అధికారులు సర్వే నిర్వహించారు. సర్వేలో హద్దులు తేడా రావడంతో భూకబ్జాదారులకు అధికారులు అండగా ఉంటూ హద్దులు మార్చుతున్నారని స్థానికులు ఆరోపించారు. దీంతో స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఏడీ హద్దులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే ప్రకారం హద్దులను ఏర్పాటు చేశాం. ఏదైనా పట్టాలు ఉంటే జిరాక్స్‌లు తీసుకుని తహసీల్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. అవసరమైతే రీ సర్వే చేపడతామన్నారు. స్థానికులు కొందరు భూకబ్జాదారులకే అధికారులు వత్తాసు పలుకుతున్నారంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అధికారులతో సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.